సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
16 శనివారం, మార్చి 2024 పేజీలు: 08

# ఎన్నికల నియమావళిని ప్రతి అధికారి తప్పనిసరిగా ఆచరించాలి

### విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### పారదర్శకంగా ఎన్నికల విధులను నిర్వహించాలి : ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వరాదు

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్ : భారత ఎన్నికల సంఘం చే నోటిఫికేషన్ జారీ చేసిన పిదప ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి అధికారి తప్పనిసరిగా ఆచరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. శుక్రవారం రాయచోటిలోని కలెక్టరేట్ నుంచి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి, విఎస్టి, వివిటి టీములలోని అధికారులు, సిబ్బంది తదితరులతో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన పిదప ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా వివిధ అంశాలలో పాటించాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎన్నికల ప్రవర్తన నియమావళి చాలా ముఖ్యమైనది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రవర్తన నియమావళి అమలు చేయడం మన అందరి బాధ్యత. ఇందులో భాగంగా జిల్లా కేంద్రం కలెక్టరేట్ నందు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి రిపోర్టును రిటర్నింగ్ అధికారి ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి పంపించాల్సి ఉంటుందన్నారు. సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి 100 నిమిషాల వ్యవధిలోనే వాటికి సంబంధించిన నివేదికను సమర్పించాల్సి ఉందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి సరిగా అమలు అవుతుందా లేదా అని ఎన్నికల పరిశీలకులు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తారని... అధికారులందరూ జాగ్రత్తగా బాధ్యతతో వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోడల్ కోడ్ అతిక్రమించరాదు. మోడల్ కోడ్ ఉల్లంఘించే పరిస్థితులను ఎవరు తీసుకురాకూడదు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుంది. అధికారులందరూ ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుంది. రాజకీయపరంగా ఎలాంటి కార్యక్రమాలలో పాల్గొనరాదు. అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలలోని రాజకీయ నాయకుల ఫోటోలు, వాల్ పోస్టర్లు, పత్రాలు, ఇతరత్రా ఏమైనా ఉంటే వాటన్నిటిని వెంటనే తొలగించాలన్నారు. జాతీయ నాయకులు మినహా అన్ని రాజకీయ సంబంధ విగ్రహాలకు ముసుగులు వేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏం చేయాలి ఏం చేయకూడదు అని అంశాలపై స్పష్టత కలిగించాలి. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలపై అవగాహన ఉండడం ఎంతో కీలకం. వాటిని పాటించడంతోపాటు పారదర్శకంగా విధులు నిర్వహించాలి. ఎన్నికలలో ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి, విఎస్టి, వివిటి టీములలోని అధికారులు, సిబ్బంది ఎన్నికలలో నిర్వహించవలసిన బాధ్యతలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విధులను నిర్వహించాలి. ఇందుకు సంబంధించి ఎన్నికల కమిషన్ జారీ చేసిన హ్యాండ్ బుక్కును పూర్తిగా చదివి అర్థం చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల

2 లో

# రాజకీయ కారణాలతో నా భర్తను హత్య చేశారు





5 వ స్మారకోత్సవ, జ్ఞాపకార్థ సభ కు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి, అన్నా అని పిలిపించుకున్న వాడే హంతకులకు రక్షణగా ఉన్నాడు.. చెల్లెళ్ళ మీద ఎన్ని అభాండాలు వేసినా తట్టుకున్నాం, సునీత చేస్తున్న న్యాయ పోరాటానికి,ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటాలి.. ఈ గడ్డ సాక్షిగా మాట ఇస్తున్న, సునీత వెనుక నేనున్నా.. ఇది ఆస్తికోసం,అంతస్తు కోసం జరిగే పోరాటం కాదు.న్యాయం కోసం జరుగుతున్న పోరాటం. ప్రజలందరూ ఒక నిర్ణయం తీసుకోవాలి. హత్యా రాజకీయాలను తిప్పి కొట్టాలి. హంతుకుల పక్షాన నిలబడ్డ వారికి ఒక గుణపాఠం నేర్పాలి. నిజం గెలవాలి - వైఎస్ షర్మిలా రెడ్డి.

కడపబ్యూరో, మేజర్‌న్యూస్ : కడప జయరాజ్ గార్డెన్‌లో మాజీ మంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి 5వ వర్ధంతి సభలో అతని సతీమణి సౌభాగ్యమ్మ మాట్లాడుతూ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, వివేకానందరెడ్డి పులివెందులలో ఫ్యాక్షన్ ను రూపుమాపారని అలాంటిది ఐదేళ్ల కిందట మా ఇంట్లో ఇంత ఘోరం జరిగింది – మా ఇంట్లోనే శత్రువులు ఉన్నారని ఊహించలేదని వివేకా హంతకులను జగన్ కాపాడుతున్నట్లు అనుమానాలున్నాయని జగన్‌కు అధికారముందని అవినాష్, భాస్కర్ రెడ్డిని రక్షిస్తున్నారని 2019 మార్చి 15న ఉదయం హత్య జరిగితే జగన్ సాయంత్రానికి వచ్చారన్నారు. వై.ఎస్. జగన్ ఆలస్యంగా రావడంలోనే అనుమానాలు ఉన్నాయన్నారు. హత్య విషయం అందరికంటే ముందు జగన్, భారతికి తెలుసని వారు ఆరోపించారు. హత్య కేసులో న్యాయం కావాలని కుటుంబమంతా వెళ్లి జగన్ ను అడిగామని సునీత పిటిషన్ వేసే చివరిక్షణంలోనూ జగన్ కు సమాచారమిచ్చినా స్పందించలేదని సునీత ఒంటరిగా న్యాయపోరాటం చేస్తుంటే ముప్పుతిప్పలు పెడుతున్నారని ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. కూల్చడంతో పాలన ప్రారంభించిన జగన్‌కు పాలించే హక్కులేదన్నారు. మంచి పాలకుడు రాష్ట్రానికి రావాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

# శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

### ఏప్రిల్ 16 నుంచి శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు

### ఏప్రిల్ 22 శ్రీ సీతారామ కళ్యాణం - టీటీడీ జేఈవో వీరబ్రహ్మం





ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో 2024 ఏప్రిల్ 16వ తేదీ నుంచి అంకురార్పణ కార్యక్రమంతో కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు టిటిడి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం ఉదయం టిటిడి జెఈఓ వీరబ్రహ్మం పరిపాలన భవనంలో అధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా ఆయన బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయం వద్ద, కళ్యాణ వేదిక వద్ద భక్తుల సౌకర్యార్థం గుత్తేదారులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించి దిశా నిర్దేశితం తెలియజేయడం జరిగింది. అనంతరం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం పాత్రికేయులతో మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల కంటే సరికొత్త ఆలోచనలతో ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీ నుంచి అంకురార్పణ కార్యక్రమంతో టీటీడీ పర్యవేక్షణలో జగదభి రాముని ఉత్సవాలకు ఆలయ అర్చకులు వైదిక సాంప్రదాయ పద్ధతిలో నాంది పలుకుతున్నారన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు మౌలిక సౌకర్యాల నిమిత్తం టిటిడి అధికారులకు ఇదివరకే సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏ విషయంలోను రాజీ పడకుండా విధివిధానాల్లో ఎటువంటి పొరపాట్లు ఉండవన్నారు. ఏప్రిల్ 22వ తేదీ రాత్రి సమయంలో చంద్రబింబం తిలకిస్తూ ఉండంగా భక్తుల సమక్షంలో శ్రీ సీతారామ కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేయడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు స్వామివారి కల్యాణానికి హాజరయ్యే భక్తులకు మౌలిక సౌకర్యాల విషయంలో ఎటువంటి రాజీ ఉండదన్నారు. ఆధ్యాత్మిక వాతావరణల మధ్య ప్రశాంతంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు విశాలమైన గ్యాలరీలో ఎండాకాలం కావడం చేత వేసవి తాపం తట్టుకునేందుకు ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కల్యాణోత్సవం సమయంలో భక్తులకు అందరికీ

2 లో

# నేడు మోగనున్న ఎన్నికల నగారా !

### ఎన్నికల నియమాళిని ప్రకటించనున్న ఈ.సి.

### కొంతకాలంగా ఎదురుచూస్తున్న ఉత్కంఠకు తెర

### ఆసక్తిగా ఎదురుచూస్తున్న రాజకీయ పార్టీలు

కడపబ్యూరో, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా ఎదురుచూస్తున్న లోక్‌సభ స్థానాలకు, కొన్ని రాష్ట్రాలలో అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల కమిషన్ నేడు షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. నేడు ఎన్నికలకు సంబంధించి ఎన్ని విడుతలలో ఎన్నికలు నిర్వహించాలి నియమనిబంధనలు పూర్తిగా వెల్లడించనుంది. అలాగే రాష్ట్రంలో కొంత కాలంగా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల నియామళి కోసం ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే నియామళి రాకముందే ఆయా రాజకీయ పార్టీలు ప్రచారాలను జోరుగా కొనసాగిస్తున్నాయి. టిడిపి, బిజెపి, జనసేన కూటమితో విజయాన్ని సాధిస్తామని ధీమాతో ప్రచారాన్ని కొనసాగిస్తూ ముందుకు వెళుతుంది. అలాగే ఈ కూటమి అభ్యర్థుల ఖరారు విషయంలో ముందునే చెప్పాలి. టికెట్లు ఖారారు కావడంతో అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. అలాగే వైసిపి కూడా నేడు అభ్యర్థుల ఖరారు విషయంలో తుది నిర్ణయంగా ప్రకటించనుంది. ఈ ఎన్నికల్లో ఆయా పార్టీలు ఏ మేరకు విజయం సాధిస్తారో వేచి చూడాల్సిందే.

# బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



ప్రసాదము, మంచినీరు, మజ్జిగ, తలంబ్రాలు, ముత్యాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నెల రోజుల నుంచి గుత్తేదారులతో అభివృద్ధి పనులన్నీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశాడు. గ్యాలరీలో భక్తులను ఏ విధంగా అనుమతించాలి అనే విషయాలను సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము అత్యంత ఆడంబరంగా కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పత్రికా సమావేశంలో తెలియజేశాడు. అనంతరం ఆయన కోదండ రామస్వామి దర్శనం నిమిత్తం ఆలయంలోకి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ గుణ భూషణ్ రెడ్డి, డిప్యూటీఈవోలు నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, అదనపు ఆరోగ్యాధికారి సునీల్, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని

(మొదటి పేజీ తరువాయి)

విధులు సక్రమంగా నిర్వహించగలుగుతారు. మండల నియోజకవర్గ పరిధిలో వివిధ రకాల మేనేజ్మెంట్ టీములలో అధికారులు, సిబ్బంది, పోలీసు శాఖ వారితో కూడా సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి విధులను నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, వివిధ శాఖల జిల్లా నోడల్ అధికారులు, ఆర్డీవోలు, ఈఆర్వో లు, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనపై నమ్మకం కలిగింది

## కొర్రపాడులో వైసిపి విస్తృత ప్రచారం



రాజుపాళెం మేజర్‌న్యూస్: గడిచిన కాలంలో జగనన్న పాలనపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కలిగిందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం కొర్రపాడు గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సోదరునికి ఘన స్వాగతం లభించింది. పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజల నడుమ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కిరణ్ కుమార్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, యువ నాయకుడు గౌతమ్ రెడ్డి మండల వైసీపీ నాయకులు ప్రతాపరెడ్డి శేఖర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి బలరామిరెడ్డి జగదీశ్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన డ్రైనేజ్ కాలువకు భూమి పూజ



బద్వేలు, మేజర్ న్యూస్: బద్వేలు మున్సిపాలిటీ పరిధి మైదుకూరు రోడ్ శ్రీ వాసవి అపార్ట్మెంట్ వద్ద నూతన డ్రైనేజీ కాలువకు భూమి పూజ చేపట్టిన మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, బద్వేలు ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ కన్వీనర్ ఈగ యధారెడ్డి, సుబ్బా రెడ్డి శ్రీను కాంట్రాక్టర్ శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతపది సంవత్సరాలుగా అపార్ట్మెంట్ వద్ద నోచుకోని డ్రైనేజీ కాలువకు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా భూమి పూజ చేపట్టడం వలన పలువురు అపార్ట్మెంట్ వాసులు చైర్మన్ రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యం అంటూ కాకపోతే కొంత సమయం పడుతుంది మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు పార్కులు ఏర్పాటు చేసి జిల్లాలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి తెలిపారు.వైసిపి పాలనలో బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధి ఎంతగానో జరిగిందని రాబోవు రోజుల్లో కూడా బద్వేలు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రజలు ప్రతి ఒక్కరు కూడా గమనిస్తూనే ఉన్నారన్నారు. త్వరలోనే డ్రైనేజీ కాలవను పూర్తి చేస్తామని అపార్ట్మెంట్ వాసులకు తెలిపారు.ఈభూమి పూజ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు, సత్య టౌన్షిప్ అధినేత సముద్రాల సుబ్బారావు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు,ముచ్చర్ల సుధాకర్ రావు,వల్లం కొండు సత్యనారాయణ, చింతకుంట కృష్ణమూర్తి తదితరులు పాల్గోన్నారు.

# తెలుగుదేశం అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం : మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు అసెంబ్లీ విషయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి పనిచేస్తామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బద్వేలు, గోపవరం,అట్లూరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆమె సమావేశం అయ్యారు సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ బద్వేలు అసెంబ్లీ బిజెపికి కేటాయిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం కట్టుబడి పనిచేయాలని ఆమె నాయకులను కార్యకర్తలను కోరారు

# వైయస్సార్ మటన్ మార్కెట్ ప్రారంభోత్సవం

పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా అత్యాధునిక సౌకర్యాలతో పార్నపల్లి రోడ్డు సమీపంలో నూతనముగా నిర్మించిన వైయస్సార్ మటన్ మార్కెట్ ను పాడ ఓఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కమిషనర్ రమణారెడ్డి, కౌన్సిలర్ లక్ష్మి ప్రసన్న, లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక నూతన టెక్నాలజీతో నిర్మించిన వైయస్సార్ మటన్ మార్కెట్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని మాంసాహారులకు ఒకే చోట మాంసం, చికెను, మరియు చేపలు అందుబాటులో ఉండాలన్న ఆలోచనలో భాగంగా వ్యాపారస్తుల కోసం అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిర్మించి నేడు ప్రారంభోత్సవం నిర్వహించుకోవడం మంచి పరిణామం ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావు, రమణ, కౌన్సిలర్ కోడి రమణ, జెసిఎస్ ఇన్చార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి, రవి, సంపత్, యూత్ నాయకుడు ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

## జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆయా ప్రాంతాల్లో మేము మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్సీపి ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రతి హామీని సిఎం జగన్ అమలు చేశారన్నారు. అంతేకాకుండా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ ఆర్సీపిని ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. వార్డు సభ్యుడు పోలేపల్లి గణేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ కమతం రాజాతో పాటు ఇతర వైఎస్సార్‌సీపీ నాయకులు మేము మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి ఆది, రవికుమార్, ఖాదర్, ఓబులేసు, కరీం, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురిపై వేధింపుల కేసు నమోదు

మదనపల్లి క్రైమ్, మేజర్‌న్యూస్ : అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్న నలుగురిపై మదనపల్లి తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ మోహన్ నాయక్ కథనం మేరకు.. బి కొత్తకోటకు చెందిన ఎస్ కౌసర్ తస్మియా ఐదేళ్ల క్రితం మదనపల్లి పట్టణం ఈశ్వరమ్మ కాలనీకి చెందిన జాఫర్ జాతికుని పెళ్లి చేసుకుందన్నారు. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉండగా తరచూ అతను కోసం వేధిస్తుండడంతో ఆమె తాలూకా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విచారణ చేపట్టిన ఏఎస్ఐ మోహన్ నాయక్ కౌశిర్ తస్మియా భర్త జాఫర్ సాదిక్, అత్తమామలు అబిదా, హుస్సేన్, ఆడబిడ్డ కౌసర్ పై అతను కట్నం కోసం వేధించిన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ముంగిటికే వైద్య సేవలు

## కొత్తపల్లి సచివాలయం కన్వీనర్ మహేష్ బాబు వెల్లడి

మదనపల్లె,మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ముంగిటికే వైద్య సేవలు అందుతున్నాయని కొత్తపల్లి సచివాలయం కన్వీనర్ మహేష్ బాబు వెల్లడించారు.శుక్రవారం కొత్తపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యనిస్తున్నారని,ఇందులో భాగంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి 3 వేలకుపైగా జబ్బులను తీసుకొచ్చి పేద ప్రజల ఆరోగ్యానికి భరోసానిచ్చారన్నారు.అంతేకాకుండా జగనన్న ఆరోగ్య సురక్ష -1,2 ద్వారా ప్రజలకు వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు.ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి జగన్,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ లను గెలిపించుకుందామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం ప్రజలకు జగనన్న



ఆరోగ్య సురక్ష కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగరాణి, పంచాయతీ కార్యదర్శి షర్ఫుద్దీన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కరస్పాండెంట్ సస్పెండ్ హైకోర్టు స్టే



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని హెచ్ఎంఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల యాజమాన్యం తనపై అక్రమ సస్పెన్షన్ విధించడంపై హైకోర్టులో స్టే విధించారని కరస్పాండెంట్ కె.ఎం.డి దేవ సుం దరం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలలో ఖాళీ గా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో నియామక ప్రక్రియ చేపట్టామని ఆ సమయంలో తనపై యాజమాన్యం ఎలాంటి కారణాలు లేకుండా అక్రమంగా సస్పెన్షన్ చేసినట్లు తనకు ఫిబ్రవరి 26న నోటీసు అందజేశారని, అనంతరం మార్చి 12న సస్పెన్షన్ పై తాను హైకోర్టుకు వెళ్లడంతో స్టే విధించారని ఆయన తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ



వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని కుప్పాలపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్వడా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునిత తెలిపారు. గర్భిణీ, బాలింత మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి అవగాహన కల్పించామన్నారు. అలాగే రక్తహీనత, ముర్రుపాలు తదితర వాటిపై తల్లులకు వివరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి.నాగరత్న, ఏఎన్ఎం జ్యోతి, మహిళా పోలీసు ఆయిషా, టీచర్ చంద్రావతి, ఆశా, ఆయాలు పాల్గొన్నారు.

# వైయస్సార్ చేయూత నిధులు చెక్కుల పంపిణీ




కలసపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ చేయూత 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల ఎస్సీ, ఎస్టి, బిసి మైనారిటీ మహిళలకు 18,750 నాలుగో విడతలో భాగంగా కలసపాడుమండలం మరియు కాశినాయన మండలాలకు సంబంధించిన అక్క చెల్లెమ్మలకు చెక్కును రిలీజ్ చేశారు. శుక్రవారం కలసపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లె ఆర్.సి.యం. హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే, డాక్టర్ సుధ, ప్రభుత్వ పంచాయతీ రాజ్ సలహాదారులు నాగార్జున రెడ్డి కలసపాడు మండల జడ్పిటిసి గురువిరెడ్డి, మండలఅధ్యక్షులు నిర్మల నారాయణ, మండల జేఏసీ కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్, సగిలి సుదర్శన్, కాశినాయన మండల జేఏసీ కన్వీనర్ హనుమంత్ రెడ్డి, ఎగువ రామాపురం సహకార సొసైటీ చైర్మన్ పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి, రాజుపాలెం సర్పంచి,మాజీ ఎంపీపీ సూధా రామకృష్ణారెడ్డి, సర్పంచి రవణమ్మ, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గురవయ్య, మండల వైసీపీ నాయకులు డ్వాక్రా వెలుగు అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు మహిళలు అక్కా చెల్లెమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలూరుకు బ్రిడ్జి వంతెన పనులు ప్రారంభం



కాశినాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలంలోని పిట్టిగుంట నుంచి ఉప్పలూరుకు సగిలేరులో సీఎం జెసి నిధులతో సుమారు 10 కోట్లతో వంతెన మంజూర అయి శుక్రవారం పని ప్రారంభించినట్లు కన్ సెక్షన్ అధికారి వెంకటేశ్వర్లు పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శిగా పవన్ కుమార్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన పవన్ కుమార్ రెడ్డి నీ వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి నియమితులయ్యారు.విద్యార్థి విభాగం లో ఆక్టివ్ గా ఉన్న పవన్ రెడ్డి సేవలను గుర్తించి వైసీపీ అధిష్టానం విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి నియమించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డికి, వైఎస్ భాస్కర్ రెడ్డికి, వైయస మనోహర్ రెడ్డికి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డికి, వైయస్ అభిషేక్ రెడ్డికి, విద్యార్థి భాగం రాష్ట్ర అధ్యక్షులు చైతన్య కి, జిల్లా విద్యార్థి అధ్యక్షులు దత్త సాయి కి,వైకాపా యువ నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. ఈ సందర్భంగా గా పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఎన్ని పార్టీలు ఏకమై వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు.

# తండ్రికి నివాళులర్పించిన వైఎస్ సునీత



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా వివేకా సమాధి వద్ద వైయస్ సునీత కుటుంబ సభ్యులతో కలిసి తండ్రికి నివాళులర్పించారు పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైయస్సార్ బరియల్ గ్రౌండ్‌లో వివేక భర్య సౌభాగ్యమ్మ కూతురు వైయస్ సునీత, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, వైయస్ ప్రతాపరెడ్డి, వైఎస్ సుధీకర్ రెడ్డి, బావమరిది శివ ప్రకాశ్ రెడ్డిలు వైయస్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు వైయస్ వివేకానంద రెడ్డి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు నివాళులర్పించిన వారిలో వైఎస్ కుటుంబ సభ్యులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చూపు కాంగ్రెస్ వైపు

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రైతులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి బాగుంటుందని, కాంగ్రెస్ రైతుమిత్ర పార్టీగా రైతులు భావిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రైతు వ్యతిరేక పార్టీగా రైతులు భావిస్తున్నట్లు తెలిపారు. రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కిసాన్ న్యాయ్ పేరిట రైతుల కోసం 5 గ్యారంటీలు ప్రకటించడం హర్షణీయమన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం, రైతు రుణమాఫీ కోసం కమీషన్ ఏర్పాటు, పంట నష్టంపై రైతుల ఖాతాల్లో బీమా డబ్బులు జమ, దిగుమతి-ఎగుమతి విధానం అమలు, వ్యవసాయంపై జీఎస్టీ మినహాయింపు చేయడమన్నారు. ఇవన్ని అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. అందుకు కాంగ్రెస్ కు ఓటువేసి గెలిపించాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శిగా షేక్ హర్షద్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ షేక్ షమీముల్లా కుమారుడు షేక్ హర్షద్ నీ వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గా నియమితులయ్యారు.విద్యార్థి విభాగం లో ఆక్టివ్ గా ఉన్న హర్షద్ సేవలను గుర్తించి వైసీపీ అధిష్టానం విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గా నియమించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హర్షద్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి కి, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి కి, వైఎస్ భాస్కర్ రెడ్డి కి, వైయస్ మనోహర్ రెడ్డికి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డికి, వైయస్ అభిషేక్ రెడ్డికి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పకి,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి కి ,విద్యార్థి భాగం రాష్ట్ర అధ్యక్షులు చైతన్య కి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు దత్త సాయి కి,వైకాపా విద్యార్థి నేత రామ్ లక్ష్మణ్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు.

# అనుమతి లేని సిమెంటు దిమ్మెల ఫ్యాక్టరీని మూసివేయాలి

## మునిసిపల్ నీళ్లను అక్రమంగా వాడుతున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండు



గోపవరం, మేజర్‌న్యూస్: అనుమతులు లేని దిమ్మల ఫ్యాక్టరీ వెంటనే మూసివే యాలని భాకరాపేట చెరువును కబ్జా చేసి సిమెంటు దిమ్మెల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసుకున్న పొంగూరు నాగరాజు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కే శ్రీనివాసులు తెలిపారు. బద్వేలు మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా బాకరాపేట చెరువును అక్రమంగా కబ్జా చేసి సిమెంటు దిమ్మెల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి మున్సిపాలిటీ బోరు నుండి దిమ్మెలకు నీళ్లు ఉపయోగించుకుంటు ప్రజలకు తాగునీరు అందకుండా అక్రమంగా వాడుకుంటున్న పొంగూరు నాగరాజు పై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్సిస్ట్ బద్వేలు పట్టణ కార్యదర్శి కే శ్రీనివాసులు డిమాండ్ చేశారు శుక్రవారం ఉదయం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరంసిపిఎం పట్టణ కార్యదర్శి మాట్లాడుతూబద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని21వ వార్డుఐలమ్మ కాలనీ సమీపాన గలచెన్నంపల్లెగ్రామ పొలంసర్వే నెంబర్15 81భాకరాపేట చెరువు నందుపొంగూరు నాగరాజుఅనే వ్యక్తిచెరువును కబ్జా చేసిఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇరిగేసన్, రెన్యూఅనుమతులు లేకుండా సిమెంటు దిమ్మెల పరిశ్రమను అక్రమంగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయంపై అనేకసార్లు మున్సిపల్ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు తాత్కాలిక చర్యలు చేపట్టి సమస్య పరిష్కారం చూపలేదన్నారు.ఐలమ్మ కాలనీలోని దాదాపు 300 కుటుంబాలపైగా నివాసం ఉంటున్నారు భాకరాపేట చెరువులో ఉన్న మంచినీటి బోరు ద్వారా త్రాగునీరు ప్రజలకు అందుతున్నాయి కానీ డిమ్మెల ఫ్యాక్టరీ కి అనుమతులు లేకుండా మంచినీటి బోరు నుండి అనేకసార్లు దొంగగా వాడుకోవడం ద్వారా బోరు చెడిపోవడము కాలిపోవడం జరిగింది. కాబట్టి సంబంధిత అధికారులు ఎండల కాలం తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇంటింటికి నీరు అందేటట్టు చేయాలని అక్రమంగా దిమ్మెళ ఫ్యాక్టరీకి వాడుకుంటున్న బోరు నుండి నీటి సౌకర్యాలను తీసివేయాలని వారు అన్నారు ఈ సమస్యలపై సత్వరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలని ఆయన మున్సిపల్ అధికారులు కోరారు లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు చేస్తామని వారన్నారు సుందరయ్య కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలని పట్టణంలోని సుందరయ్య కాలనీలో 1006 సర్వేనెంబర్లలో నివాసముంటున్న దాదాపు 300 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారని వారు తెలిపారు మున్సిపాలిటీ అధికారులు గత మూడు నెలల క్రితం అక్కడ బోరు వేసి కనెక్షన్ ఇవ్వడం మరిచారు అన్నారు కావున మున్సిపాలిటీ అధికారులు కరెంట్ అధికారులు స్పందించి అక్కడ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి అక్కడున్నటువంటి ప్రజలకు కనెక్షన్లు మంచినీటి కనెక్షన్లు ఇచ్చి కుళాయిలు ఏర్పాటు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముడియం చిన్ని సురేంద్రతదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకలు

### టీడీపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్ : ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలగా నిలుస్తాయని రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం రాయచోటి సుండుపల్లి బైపాస్ రోడ్ లో ఉండే సలావుద్దీన్ మజీద్ లో మాజీ కోఆప్షన్ సభ్యులు సీనియర్ మైనారిటీ నాయకులు సలావుద్దీన్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని.ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులు అందరూ ఆనందంగా ఉండాలని అందుకు అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర సెక్రటరీ ప్రధాన కార్యదర్శి సగీర్,ఖాదర్ బాషా, హర్షద్,పఠాన్ బాషా, మసూద్, ఇంతియాజ్, సల్లు, మసీదు పెద్దలు మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటర్లు లేకుండా అవగాహన సదస్సు

### బయటపడ్డ రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని ఉర్దూ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన ఓటర్ల అవగాహన సదస్సు లో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓటర్లు ఏవరు లేకుండానే అవగాహన సదస్సు నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్న ఎలక్షన్ కమిషన్ 50 శాతం కంటే తక్కువ పోలైన పోలింగ్ బూతులపై ఎలక్షన్ కమిషన్ ప్రత్యేక దృష్టి పెట్టింది.ఖాజీపేట బీసీ కాలనీలోని నాలుగు పోలింగ్ బూతులలో 50% కంటే తక్కువ ఓట్లు పోలైన విషయం గుర్తించి ఈ పోలింగ్ బూతులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయమని స్థానిక ఎన్నికల అధికారులకు సూచించింది.ఇందులో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించడంలో కీలకపాత్ర వహించాల్సిన రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక రెవిన్యూ అధికారులు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఓటర్లు ఎవరు లేకపోవడం చర్చాంశనీయం. చివరికి ఒక్క ఓటరును పిలిచి అవగాహన కల్పించి మమ అనిపించారు.

## జీ.రెడ్డివారిపల్లెలో వీధి దీపాలకు మరమ్మత్తులు



సుండుపల్లె, మేజర్‌న్యూస్ : సుండుపల్లె మండల పరిధిలోని జీ రెడ్డివారిపల్లె పంచాయతీ సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు వీధి దీపాల మరమ్మతులను చేయించినట్లు తెలిపారుజీ.రెడ్డివారిపల్లి తో పాటు కొరివివాండ్లపల్లి, కొనంకివా రిపల్లి,లో పాడైపోయిన వీధి దీపాలను మరమ్మతులు చేయించి కొత్త వీధి దీపాలను అమర్చినట్లు తెలిపారు . ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామ ప్రజలు రాత్రి వేళ తిరుగుతు న్నప్పుడు అసౌకర్యానికి గురికా కుండా , ప్రజలకు వెలుతురు ఉండేలా దగ్గర ఉండి ఎలక్ట్రీషియన్ చేత బాగు చేయడం జరిగినదని సర్పంచ్ ఆకుల శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గీతాంజలి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

### కొవ్వొత్తుల ర్యాలీతో సంఘీభావం




పులివెందుల మేజర్‌న్యూస్ : వైయస్సార్సీపి పాలనలో తను పొందిన లబ్ది పట్ల మురిసిపోవడాన్ని టిడిపి జనసేన కార్యకర్తలు ట్రోలింగ్ చేసి ఆమె మృతికి కారణమైనటువంటి వారిని కఠినంగా శిక్షించాలని పులివెందులలోని మహిళా సంఘాలు మరియు ఇతర మహిళ నేతల ఆధ్వర్యంలో పాత ఆర్టీసి బస్టాండ్ వైయస్సార్ సర్కిల్ నుండి పూలంగళ్ళ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఇల్లు ఉండాలన్న గీతాంజలి కోరిక నెరవేరిన కొద్ది క్షణాలలోనే ఆమె మృతి చెందడం బాధాకరమని వీటన్నిటికీ ప్రధానమైనటువంటి కారణం జనసేన మరియు టిడిపి కార్యకర్తల ఉన్మాదమే అని వారు చేసినటువంటి ట్రోలింగ్స్ కారణంగానే ఆమె తీవ్ర మనస్తాపం చెంది రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడి మరణించడం జరిగిందని వీటికి ప్రధాన కారణం టిడిపి జనసేన నిర్వాహణ కారణమని భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించి గీతాంజలి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జేసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ మరియు చంద్రమౌళి కో ఆప్షన్ చంద్రమౌళి కౌన్సిలర్ కోడి రమణ, విజయ్ కుమార్ నాయుడు, లక్ష్మీ ప్రసన్న, హిమబిందు, పురుషోత్తం దేనియల్, డ్వాక్రా ఆర్పీలు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పఖ్వాడ పై అవగాహనా కార్యక్రమం



సుండుపల్లె, మేజర్‌న్యూస్ : సుండుపల్లి తిమ్మసముద్రం పంచాయతీ లోని వద్దపల్లి అంగన్వాడీ కేంద్రంలో సుండుపల్లి సెక్టార్ 1 సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషన్ పఖ్వాడ పై మహిళలకు,గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పోషణ్ అభియాన్ అనేది పోషణ్ 2.0 యొక్క ముఖ్యమైన స్తంభం, ఇది పోషణ కోసం సమిష్టి చర్య దిశగా కమ్యూనిటీలను ఉత్తేజపరిచేందుకు జన్ ఆందోళన్ వ్యూహాన్ని ప్రోత్సహిస్తుంది. జన ఆందోళనలో భాగంగా, భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఐదవ పోషణ్ పఖ్వాడను 09 నుండి 23 వరకు నిర్వహిస్తోంది. ఈ పోషన్ పఖ్వాడ మినుములపై ??అవగాహన పెంచడం, వృద్ధి పర్యవేక్షణపై దృష్టి సారించింది. మరియు 0%--%6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రమోషన్ మరియు సక్షం అంగన్‌వాడీ కేంద్రాల చుట్టూ పనిని వేగవంతం చేయడం. మరింత ప్రత్యేకంగా, మిల్లెట్ ఆధారిత ఆహారాలను అనుబంధ పోషకాహారంతో అనుసంధానం చేయడానికి డ్రైవ్‌ల ద్వారా పోషకాహార భద్రత కోసం మిల్లెట్స్‌ను ప్రోత్సహించడం మరియు ప్రాచుర్యం పొందడం, గృహ సందర్శనలు మరియు ఆహార ప్రదర్శన ప్రధాన దశకు చేరుకుంది. అని తల్లులకు, గర్భినీలకు, చిన్నారులకు మంచి ప్రోటీన్లు పోషకాహారం అందించటమే పోషన్ పక్వాడ లక్ష్యం అని అన్నారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ ఏర్పాటు చేసిన ప్రోటీన్ల తో కూడిన పోషకహారాన్ని గర్భిణీలకు అందజేశారు అలాగే చిన్న పిల్లలకి హైటు, వైట్ వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుండుపల్లి సెక్టార్ 1 సూపర్ వైజర్ విజయలక్ష్మి , ప్రాథమిక పాఠశాల టీచర్స్ రమణ, అంగన్వాడీ టీచర్ కొండమ్మ, ఆయా సువర్ణ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



వేంపల్లె, మేజర్‌న్యూస్: పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని వైఎస్సార్‌సీపీ యువనేత కసిరెడ్డి ఆదినా రాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 6వ సచివాలయంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. పేదల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా పాలన అందించారన్నారు. నవరత్నాల్లోని పేదలందరికీ ఇళ్ల పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా విలువైన ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలు అందించడం అభినందనీయమన్నారు. లబ్ధిదారులు కూడా సద్వినియోగం చేసుకోవాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. రాష్ట్ర దశ దిశ మార్చేందుకు..రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిపించేందుకు సిఎం జగనన్నతోనే సాధ్యపడుతుందని తెలిపారు. ఇచ్చిన మాట అమలు చేసిన సిఎం జగన్ అందరికీ ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసీలు భారతి, బ్రహ్మయ్య, వార్డు సభ్యులు నరసింహాగౌడ్, సునీల్, సచివాలయ కన్వీనర్లు పుల్లయ్యతోట నగేష్, బ్రహ్మానంద కుమార్, సెక్రటరీ చరణ్, విఆర్ఓ రామంజి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు బలగాల కవాతు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, మార్చి 15: తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన రహదారులలో శుక్రవారం ఎస్సై శివకుమార్ నేతృత్వంలో పోలీసు అదనపు బలగాల కవాతు జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల విధులలో భాగంగా జిల్లా ఎస్పీ కృష్ణారావు, డిఎస్పి ప్రసాద్ రెడ్డి, ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో అదనపు పోలీసు బలగాలచే కవాతు నిర్వహించినట్లు చెప్పారు. తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లి, బాలిరెడ్డిగారి పల్లి, కోటకొండ, కన్నె మడుగు, గోపి దిన్నె, కొట్టాల, అన్నగారిపల్లె, గంగిరెడ్డిపల్లి పంచాయతీలతో బాటు సమస్యాత్మక గ్రామాలలో ఈ పోలీస్ కవాతు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ బూతులు గల ప్రాంతాలలో ప్రశాంత వాతావరణం కోసం ముందస్తుగా పోలీసు నిఘా ఉంచామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ఇందుకు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సైతం సహకరించాలని కోరారు. ఈ కవాతులో హెడ్ కానిస్టేబుల్ శంకర, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటసుబ్బారెడ్డి నివాళులు అర్పించిన-ఆకేపాటి

సుండుపల్లె మేజర్‌న్యూస్: సుండుపల్లి మండల పరిధిలోని మడితాడు పంచాయతీలోని కొండ్రెడ్డిగారిపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మడితాటి కృష్ణమోహన్ రెడ్డి తాత. మడితాడు వెంకటసుబ్బారెడ్డి స్వర్గస్తులు అయ్యారు వారి పార్థివ దేహానికి ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతా రాణి, బి ఎల్ నరసింహారెడ్డి,మంత్రి శివారెడ్డి,లు ఘన నివాళులర్పించారు.వీరితోపాటు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమీప బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## పేదల పక్షపాతికి అండగా నిలవండి

### ఇంటింటా ప్రచారంలో జేసిఎస్ కన్వీనర్ కిషోర్



పులివెందుల, మేజర్‌న్యూస్ : నవరత్నాల పథకాలతో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ పేదల పక్షపాతిగా కొనియాడ పడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని జే సి ఎస్ కన్వీనర్ పార్నపల్లె కిషోర్ మరియు వైకాపా నాయకుడు కడియాల లక్ష్మీనారాయణ ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం స్థానిక నాలుగో వార్డ్ పరిధిలోని గాంధీనగర్, కచేరి వీధి, పురుషోత్తం రెడ్డి కాలనీ నందు ప్రచారం నిర్వహిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవి స్వీకారం చేసినప్పటి నుండి నేటి వరకు ఏయే వర్గాలకు ఏ ఏ మేరకు లబ్ది చేకూర్చింది గణాంకాలతో వివరిస్తూ అందించినటువంటి పథకాలను తెలియజేస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరియు ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మన భవిష్యత్తుకు మనమే భరోసా కల్పించుకుందామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఫైర్ రామకృష్ణ గండి ఆంజనేయులు కిరణ్ హరి విష్ణు విశ్వ ప్రశాంత్ మహేష్ మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లి అభివృద్ధికి బాధ్యతగా పనిచేస్తా

### ఉమ్మడి అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్: తనపై ఎంతో నమ్మకంతో మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగిందని,రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి తనపై పెట్టిన నమ్మకాన్ని నిలుపుకుంటానని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం ఆయన బెంగళూరు బస్టాండ్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ తనకు మదనపల్లి అభ్యర్థిగా ప్రకటించడంతో వేల మంది టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఘన స్వాగతం పలకడానికి రావడం జరిగిందని వారందరికీ జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.మదనపల్లెలో అభివృద్ధి చేసి,ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలందరూ కూడా రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.అవినీతిని,అరాచకాల ను అడ్డుకోవాలంటే చంద్రబాబు నాయుడు సీఎంగా గెలవాలని ఆయన అన్నారు.తనపై ఎంతో నమ్మకంతో టిడిపి జనసేన బిజెపి ఉమ్మ అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు నాయుడు కు, నారా లోకేష్ కు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకు,కిషోర్ కుమార్ రెడ్డికి అదేవిధంగా తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మదనపల్లిలో మృత దేహానికి రీపోస్టు మార్టం

మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ : మదనపల్లి మండలంలోని కోళ్ల బైలు మామిడి గుంపుల పల్లె వద్ద కరెంటు షాక్ తో ఇటీవల చనిపోయిన వ్యక్తి మృతదేహానికి శుక్రవారం మదనపల్లి తాలూకా పోలీసులు స్పాట్ పోస్టుమార్టం నిర్వహించారు. తాలూకా ఎస్సై లు వెంకటేష్, రవికుమార్, మోహన్ నాయక్ ల కథనం మేరకు... మదనపల్లి మండలంలోని కోళ్ల బైలు పంచాయతీ మామిడి గుంపుల పల్లి కు చెందిన లేట్ పెద్దరెడ్డప్ప రెడ్డి కుమారుడు కె వెంకట రమణారెడ్డి(60) ఇటీవల కరెంట్ షాక్ కొట్టి మృత్యువాత పడ్డాడు. దీంతో అతను అనుమానస్పదంగా మృతి చెందాడని మృతిని కుటుంబీకుల ఫిర్యాదు పై స్పందించిన తాలూకా పోలీసులు శుక్రవారం మృతదేహానికి రి పోస్ట్ మార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## ముద్దనూరు లో కేంద్ర బలగాలతో కవాత్



ముద్దనూరు, మేజర్‌న్యూస్: రాబోయే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలను దృష్ట్యా ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉపయోగించుకోవడానికి శుక్రవారం ముద్దనూరు పట్టణంలో ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాత్ నిర్వహించారు. ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంతవాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడటమే కవాతు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడానికి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయమని వారు పేర్కొన్నారు.

## పంట నమోదు ధ్రువీకరణ పత్రాల రైతుకు శ్రీరామ రక్ష ఏవో వెంకట క్రిష్ణారెడ్డి



రాజుపాలెం, మేజర్‌న్యూస్ : మండలం లోని కొర్రపాడు ఆర్బికె లో పంట నమోదు చేసుకున్న రైతులకు పంట ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను పొంది,భద్రపరచుకోవాలని రైతులని కోరారు.ఈ ధ్రువీకరణ హక్కు పత్రాలు రైతుకు శ్రీరామ రక్ష లాంటివి అని తెలిపారు.ప్రతి రైతుకు ఆర్బికే సిబ్బంది పంట నమోదు ధ్రువీకరణ పత్రాలని అందిస్తారని తెలిపారు. ఈ పత్రాలు పొందిన రైతులకి వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పలు పథకాలను లబ్ది పొందుటకు అర్హత పత్రం లాంటివి అని తెలిపారు.కొర్రపాడు గ్రామంలో 78 మంది రైతులకి ఈ పత్రాలు అందించినట్లు తెలిపారు.ముద్దనూరు మండల వ్యాప్తంగా 12 ఆర్బికే ల పరిధిలో 1638 మంది రైతులకి పంట నమోదు ధ్రువీకరణ హక్కు పత్రాలను ఆర్బికే సిబ్బంది ద్వారా ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,ఆర్బికే సిబ్బంది రాధ,గ్రామ నౌకర్లు పాల్గొన్నారు.

## కరెంటు తీగలు తప్పించండి మహాప్రభో

### విద్యుత్ షార్ట్ తో దెబ్బతింటున్న అరటి తోట ఓ రైతన్న గోడు



సిద్ధవటం, మేజర్‌న్యూస్: తమ పొలం గుండా చేతికదే ఎత్తులో ఉన్న కరెంటు తీగలను తొలగించి తమకు ఇబ్బంది లేకుండా చూడాలని రైతు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు. సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ రామస్వామి పల్లె నందు అరటి సాగు చేస్తున్న రైతు కడితం వెంకటరమణ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదంటారు మరి అలాంటి రైతుల కష్టాలు వచ్చినప్పుడు ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న మా సమస్య తీర్చలేదని, నేను సాగు చేస్తున్న నా సొంత పొలం అరటి తోటలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉన్నాయని, పంటకు నీళ్లు కట్టుకోవాల అన్న కూడా భయభ్రాంతులకు గురవుతున్నామని ,విద్యుత్ షార్ట్ ఎక్కడ వస్తుందో అనిప్రాణాలకు ముప్పు ఉందని పదే పదే అధికార దృష్టికి తీసుకెళ్లినా కూడా ప్రయోజనం లేదని రైతు వెంకటరమణ శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు .పంట సాగు చేయడానికి అప్పులు తెచ్చామని విద్యుత్ షార్ట్ తో పంటలు నాశనం అవుతున్నాయని, కరెంటు తీగలు వేలాడుతూ ఉన్నాయని దాని వల్ల మాకు ప్రాణహాని కలిగే అవకాశం ఉందని విద్యుత్ అధికారులు వెంటనే రైతుల పట్ల స్పందించి సమస్య పరిష్కారం చేయాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## వైకాపా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం

### గుల్జార్ బేగం ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం



పులివెందుల మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని శుక్రవారం నిర్వహించినటువంటి ఇంటింటా ప్రచారంలో 28వ వార్డు కౌన్సిలర్ గుల్జార్ బేగం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలే ప్రామాణికంగా అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని అదేవిధంగా పేద ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ వారి అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేసి సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేరవేయడం జరుగుతోందని వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా జగన్మోహన్ రెడ్డిని మరియు ఎంపీగా అవినాష్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు మస్తాన్, భాష మరి ఇతర వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి వీడి టీడీపీలోకి భారీ చేరికలు

ములకలచెరువు,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గ భాజపా టీడీపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దతిప్పసముద్రం మండలంలోని బూర్లపల్లి గ్రామంలో నాగిరెడ్డి నారాయణస్వామి రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నుంచి టీడీపీలోకి పలువురు నాయకులను టీడీపీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మధు వెంకటరమణారెడ్డి ,నెలవంక శ్రీనివాసులు, కోటలో చంద్రశేఖర్, రమణ ,మాజి ఎంపిటిసి మారపల్లి సీతారామరెడ్డి , ఎమ్ ఎన్ వెంకటరమణారెడ్డి, ఆకుతోట మధుసూదన్ రెడ్డి ,ఎమ్ ఎన్ బయ్యారెడ్డి ఆకుతోట రాజారెడ్డి, ఆకుతోట రెడ్డప్ప, జయరాం, మధు మంజునాథరెడ్డి ,కిట్టన్న ,మధు రాజేష్ రెడ్డి ,ఉత్తన్న, మధు సోమశేఖర్ రెడ్డి, నర్సప్ప, ఎక్స్ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి ,భాగ్యమ్మ పిడమర్లపల్లి ,నాగరాజు, బత్తుల శంకర్ రెడ్డి ,పోతిపేట పెద్దిరెడ్డి.ఈ కార్యక్రమంలో బూర్లపల్లి మాజీ సర్పంచ్ కోటలో శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్విన్ తాజ్ , మొరుసు కాపు సంఘం అధ్యక్షులు



మద్దిరెడ్డి పీటిఎం మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓబులేసు సింగిల్ విండో మాజీ చైర్మన్ సర్పంచ్ అనితా సురేష్ కె. రెడ్డప్ప , పోతుపేట చిన్నప్పరెడ్డి ,మాజి ఎంపీటీసీ వెంకటప్ప , చంద్రమోహన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకోవాలి

### డ్వామా పిడీ యదుభూషణ్ రెడ్డి

ఖాజీపేట, మేజర్‌న్యూస్: వేసవికాలంలో ఉపాధి పని చేస్తున్న ఉపాధి కూలీల ఆరోగ్యం పై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి హామీ పథక సంచాలకులు జిల్లా నీటి యాజమాన్య సంస్థ డాక్టర్ పి .యదుభూషణ్ రెడ్డి ఉపాధి కూలీలకు మరియు అధికారులకు సూచించారు. శుక్రవారం డ్వామా పిడి యదుభూషణ్ రెడ్డి మరియు మైదుకూరు క్లస్టర్ ఏపీ డి జుబేదా ఖాజీపేట ఉపాధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధి హామీ సిబ్బంది పనులపై సమీక్షించడం జరిగింది. అలాగే కూనవారిపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి క్షేత్రస్థాయిలో ఉపాధి పనులయినటువంటి నలుగురు రైతులకు సంబంధించిన పండ్ల తోటల పెంపకం తనిఖీ చేసి రైతులతో మాట్లాడి పంట దిగుబడుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పంట కాలువ పూడిక తీత పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు . అనంతరం ఈ వేసవి కాలంలో వడగాల్పుల వల్ల ఉపాధి కూలీలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించడమైనది. అందులో భాగంగా ఉపాధి హామీ పనిని ఉదయం 6 గంటలకు



మొదలుపెట్టి 11 గంటలకు పూర్తి అగునట్లు చూసుకొనవలెనని చెప్పారు. ఉపాధి హామీ కూలీలు తగినంత త్రాగు నీటిని తమ వెంట తెచ్చుకోవాలని ఉపాధి కూలీలకు సూచించాలన్నారు పని ప్రదేశంలో తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సేకరించి ప్రతి ఉపాధి హామీ పని ప్రదేశం నందు సిద్ధంగా ఉంచవలనని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఖాజీపేట మండల ఎపిఓ చంద్రశేఖర్, జె.ఆ. రాధా కుమారి, ఎఫ్.ఓ.ఎస్. సుబ్బారావు, గురు బాబు, ఓబన్న, శివ సుబ్రహ్మణ్యం, ఎఫ్.ఓ. సాంబశివరెడ్డి, ఎఫ్.ఓ. ఓబులయ్య, మౌనిక, చంద్రయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

బద్వేలు, మేజర్‌న్యూస్: శుక్రవారం బద్వేలు పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని జాతీయ బీ.సీ.సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యోగివేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు,బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రగొల్ల గోపాలస్వామి యాదవ్ హాజరై గోపాలస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టముతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని, ఉన్నత విద్య వల్లనే సమాజంలో గౌరవం, ఆర్థికాభివృద్ధి జరుగుతుందన్నారు.10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బి.సి హాస్టల్ లోని పదిమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు, ప్రశంసా పత్రము, పూలే సావిత్రిబాయి పూలేల మెమెంటో ఇస్తామన్నారు. కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ నైతిక విలువలతో చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని,జీవిత ఉన్నత లక్ష్యసాధన కలలను కని వాటిని సాకారం చేసుకోవాలని హితవు పలికారు.10వ తరగతి పరీక్షల్లో మొట్టమొదటి మార్కులు సాధించిన ఒక విద్యార్థికి ఒక జత డ్రెస్సును బహుకరిస్తానని చెప్పారు.ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్షులు సత్తార్ మాట్లాడుతూ హాస్టల్ లో వుండే విద్యార్థులందరూ కుల మతాలకు అతీతంగా ప్రేమ స్నేహాలతో కలిసిమెలిసి ఆదర్శంగా వుండాలని పిలుపునిచ్చారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు ధ్యానం ద్వారా జ్ఞాపక శక్తి, జ్ఞానము పెరుగుతుందని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సమయ పాలన,పట్టుదల,అంకితభావంతోకృషిచేస్తే



సాధించలేనిది ఏమీ లేదని అన్నారు.పెండింగ్ లో వున్న 4 నెలల డైట్ ఛార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహార లోపం జరుగకుండా చూడాలి, ఇదివరకు ఇస్తున్న దుప్పట్లు,నోట్ పుస్తకాలు, కాస్మటిక్ ఛార్జీలు ఈ విద్యా సంవత్సరం ఇవ్వకపోవడం ,బి.సి హాస్టళ్లలో ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి ఇదివరకు ఏర్పాటుచేసిన ట్యూటర్లను కొనసాగించకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.వసతి గృహాలలో ఖాళీగా వున్న సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలి,అరకొర వసతులతో ప్రైవేటు భవనాలలో వున్న వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించి విద్యార్థుల వసతి సౌకర్యాలను మెరుగు పరచి బి.సి వసతి గృహాల్లో గణనీయంగా పడిపోయిన విద్యార్థుల సంఖ్య పెరుగునట్లు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీ.సీ.సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. రామసుబ్బయ్య యాదవ్,జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.రమణ యాదవ్,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

## పన్నులు కట్టించుకున్నారు.. పరిశుభ్రతను మరిచారు..

### కేఎస్ అగ్రహారం పంచాయతీ తీరుపై సర్వత్రా విమర్శలు

చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలకి కూత వేటు దూరంలో అంబేద్కర్ సర్కిల్ దినదిన అభివృద్ధి చెందుతూ దూసుకుపోతూ ఉంటే కే ఎస్ అగ్రహారం పంచాయతీ సిబ్బంది అక్కడ కనీస అవస్థాపన సౌకర్యాలు కల్పనలో విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు అనేక రకాల కిరణా , చికెన్ షాపులు టిఫిన్ అంగళ్లు ఇంకా అనేక రకాల షాపులు ఏర్పడి అభివృద్ధి చిరునామాగా అంబేద్కర్ సర్కిల్ ఉంది కనీసం వీధిలైట్ల ఏర్పాట్లు కూడా సరిగా లేకపోవడం నీటి సౌకర్యంతో ఇబ్బంది పడుతున్న అక్కడ ప్రజలు ఇంతవరకు ఆ సమస్య తీరకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇటీవల పంచాయతీ సిబ్బంది చొరవ చూపి బోరు వేయించిన మాట కొంతవరకు ఊరట కలిగిస్తుంది ఇవన్నీ ఒక ఎత్తైతే దినదిన అభివృద్ధిలో దూసుకుపోతున్న అంబేద్కర్ సర్కిల్లో అపరిశుభ్రతకు ఆనవాళ్లుగా మారుతున్నాయి సర్కిల్ నలదికుల చెత్తాచెదారం పేరుకుపోయి ఉంది ఇలా పేరుకు పోతూ ఉంటే ప్రజలకు ఇబ్బందికరంగా తయారవుతుందని దోమలు ప్రజలను ఇబ్బంది కలిగిస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తూ మా సర్కిల్ డెవలప్ లో పంచాయతీ సిబ్బంది చొరవ చెప్పడం లేదని విమర్శిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కనీసం పరిశుభ్రతను పాటించడానికి అయినా పంచాయతీ సిబ్బంది చొరవ చూపాలని



అలా చొరవ చూపని పక్షంలో ఇక్కడ చాలా అపరిశుభ్రతగా తయారయ్యే ప్రమాదం ఉందని తక్షణమే మండల అధికారులు స్పందించి కేఎస్ అగ్రహారం పంచాయతీ కార్యదర్శి తగిన ఆదేశాలు జారీ చేసి అపరిశుభ్రతను పూర్తిగా తొలగించి పరిశుభ్రతగా ఉంచుకోవడానికి ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైతే పై ప్రాంతంలో పడే వర్షపు నీరు అంతా ఆ కాలవకుండానే ప్రవహించి గుంచిన ఏరులో కలుస్తుంది ఇలా చెత్త పేరుకుపోవడం తీవ్ర సమస్యకు దోహదపడుతుందని వారు తెలిపారు. సంబంధిత అధికారులను వివరణ అడగగా కచ్చితంగా ఈ సమస్య తమ దృష్టికి వచ్చింది వెంటనే రెండు మూడు రోజుల్లోనే పరిశుభ్రతపై పూర్తిగా దృష్టి సారిస్తామని తెలిపారు.

## అంబేద్కర్ ను గౌరవించుకుందాం ఫ్లెక్సీల ఏర్పాటు దూరంగా ఉంచుదాం

చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గుంటి శ్రీరాములు ఇంటి దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత ప్రజల అందరివాడు జాతి యావత్తుకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్ నో గౌరవించుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి పైన ఉంది ఆయన రాజకీయ పార్టీలకు అతీతుడిగా చూడవలసిన అవసరం ఉంది కానీ కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ ప్రచార ఆర్భాటాల కోసం ఆయన విగ్రహం కనబడకుండా ఫ్లెక్సీలుఏర్పాటు చేయడం తీవ్రవిమర్శలకు తావిస్తుంది అంబేద్కర్ జయంతులను వర్ధింతులను ఆర్భాటంగా జరుపుకోవడం కాదు ఆయనకు రాజకీయ రంగును అంటగట్టినప్పుడు స్పందించవలసిన సంఘాలు నిమ్మకు నిరుతున్నట్లు ఉండడం విమర్శలకు తావిస్తుంది అంబేద్కర్ ఎందరికో ఆదర్శప్రాయుడు ఏ రాజకీయ పార్టీ నాయకులు గాని రాజకీయ పార్టీల కార్యకర్తలు కానీ ఆయనను రఘువరపరిచి నిర్ణయాలు తీసుకోకూడదు గౌరవించుకోవలసిన అవసరం ప్రతి రాజకీయ పార్టీ పైన ఉంది ఆయన విగ్రహానికి పూలమాలలు వేయడం వరకు ఉంటే మంచిది కానీ ఆయన కనపడకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు



చేయడం చాలా దారుణమని అంబేద్కర్ అభిమానులు సమాజ సేవకులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు వెంటనే ఆయన విగ్రహ విగ్రహం కనబడకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది ఆయన భారత దేశ జాతి ఆస్తి ఏ రాజకీయ పార్టీకి అనుకూలుడు కాదు కాబట్టి దయవుంచి ఆయన విగ్రహం దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా ఉండాలి అని చిట్వేలి మానవ హక్కుల సంఘం తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తుంది.

## వినియోగదారుడా మేలుకో

బద్వేల్, మేజర్‌న్యూస్: శుక్రవారం బద్వేలు పట్టణంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమం వినియోగదారుల రక్షణ మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్వేలు గురుమూర్తి ఆధ్వర్వంలో జరిగినది.ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ వినియోగదారుడు నిత్యం వ్యాపారుల చేతుల్లో మోసపోతున్నందున 1986 లో భారత ప్రభుత్వం వినియోగదారుల రక్షణ కొరకు చట్టం చేయడమైనది. నేటికి కూడా ఈ చట్టం గురించి ప్రజలలో అవగాహన లేక వ్యాపారుల చేతుల్లో మోసపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం దురదృష్టకరమని, నిత్యావసర దుకాణాల్లో కానీ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో కానీ ధరల పట్టికలు వేయకుండా వ్యాపారులు చెప్పిన ధరలకే కొనవలసిన, అమ్మవలసిన దుస్థితిలో ఉండటం అన్యామన్నారు. లక్షలు వెచ్చించి కొంటున్న బంగారు నగలకు కానీ ఆరోగ్యాన్ని కాపాడి ప్రాణాలను రక్షించే మందుల షాపుల్లో కానీ బిల్లులు ఇవ్వడంలేదు. ప్రజలు తప్పనిసరిగా బిల్లులు అడిగి తీసుకుంటే నాణ్యతా లోపం కానీ అధిక ధర కానీ వున్నట్లయితే జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు వేసి మన సొమ్మును వసూలు చేసుకొనవచ్చుని, ప్రజలు



మోసపోతున్నారంటే ప్రభుత్వం ప్రజల కొరకు చేసిన చట్టాలను అధికారులు ప్రజలకు అవగాహన కల్పించకపోవడమేనన్నారు. సమాచార హక్కుచట్టం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బయ్య యాదవ్,జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు,ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు యస్.ఎ.సత్తార్ కె.బి రసూల్, డి.వై.యఫ్.ఐ పట్టణ కార్యదర్శి జి.నాగేంద్ర,రజక సంఘం నాయకులు వడ్డమాను వెంకటరమణ,దళిత సంఘం నాయకులు ఓ.యస్.వి ప్రసాద్,బి.సి సంఘం నాయకులు కుంభ గిరిరాజగోపాల్ బి.సి బాలయ్య డి.బి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు అభివృద్ధి

### సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు - ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి

సిద్ధవటం మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేటలో డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు విముక్తి కలిగే విధంగా గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క ఆధ్వర్యంలో శుక్రవారం పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీ ఎలక్షన్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం డ్రైనేజీ పనులు శాశ్వత పద్ధతిలో పనులు చేస్తున్నామని గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి తెలియజేశారు. డ్రైనేజీ పూర్తిగా తీసేసి గ్రామ ప్రజలకు



ఎటువంటి విష జ్వరాలు సోకకుండా శాశ్వత పద్ధతిలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పనులు చేస్తున్నామని, ప్లాస్టిక్ వంటి పదార్థాలు డ్రైనేజీ కాలువలలో ఎవరు వేయకూడదని గ్రీన్ అంబాసిడర్ వాహనం వచ్చినప్పుడు పారిశుధ్య కార్మికులకు అందజేయాలని, గ్రామ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగం మురళీమోహన్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ల అనుమతులు నిలుపుదల చేయాలి : జెబిపి



వీరబల్లి, మేజర్‌న్యూస్ :నిబంధనలుకు విరుద్ధంగా వాల్టా చట్టానికి వ్యతిరేకంగా ప్రతిమా ఇన్ఫ్రా లిమిటెడ్ సిబ్బంది గత ఆరు నెలలుగా వీరబల్లి మండల రైతులను వేధింపులకు గురి చేయడం అన్యాయమని జై బీమ్ భారత్ పార్టీ రాజంపేట అసెంబ్లీ అబ్యర్థి విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు.గతంలో వీరబల్లి మండలంలో ఇసుక రీచ్లు పెట్టడానికి అనుకూలమైన ప్రాంతం కాదని ఇక్కడ రీచ్లు నిర్మిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న మామిడి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వస్తాయని, ప్రభుత్వం రీచ్లు పెట్టాలని ఒత్తిడులు చేసినా అప్పటి సంస్థ భూగర్భ జలాలు అడుగింటి ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని వారు విరమించుకోవడం జరిగింది. గత ఆరు నెలలుగా ఎన్నో సార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన ప్రజా సేకరణ జరగకుండానే వీరబల్లి మండలంలో రీచ్లు పెట్టాలనే మొండి పట్టుదలను విరమించుకోవలన్నారు. వాల్టా చట్టానికి వ్యతిరేకంగా అనుమతులు పొందితే జైబీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ న్యాయ మూర్తి జడ శ్రావణ్ కుమార్ ద్వార హైకోర్టులో పిటిషన్ వేసి వీరబల్లి మండల రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా జై బీమ్ భారత్ పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు.

## తక్కువ ధరకు బంగారం ఇస్తామని ఘరానా మోసం

**బాదితుడు బాపట్లకు చెందిన ఆర్ఎంపీ వైద్యులు..**

**కేసు నమోదు చేసిన మదనపల్లి తాలూకా పోలీసులు....**

మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ : తన వ్యవసాయ భూమిలో దుక్కి దున్ను తుండగా బంగారు హారం దొరికిందని బాపట్ల కు చెందిన నమ్మించి ఏడున్నర లక్షలు కాజేసి ఘరానా మోసంకు పాల్పడ్డ ఘటన పై మదనపల్లి తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై లు వెంకటేష్, రవికుమార్, మోహన్ నాయక్ ల కథనం మేరకు.. బాపట్ల కర్లపాలెం మండలం, పెద్ద పులుగు పాలెం కు చెందిన గౌస్ గుర్తుస్(45) ఆర్ఎంపి వైద్యుని నమ్మించి మదనపల్లి పరిసరాలలో ఉంటున్న కొందరు వ్యక్తులు తాము పొలములు దుక్కి దున్నుతుండగా బంగారు హారం దొరికిందని తక్కువ ధరకే ఇస్తామని నమ్మించినట్లు చెప్పారు. పథకం ప్రకారం వారు నకిలీ హారం ఇచ్చి ఏడున్నర లక్షలు తీసుకొని మోసం చేసి వెళ్లిపోవడం జరిగిందని బాధ్యతలు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ రవికుమార్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పారు

## తప్పుడు సమాచారం సబబు కాదు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు



గోపవరం మేజర్‌న్యూస్: బిజెపి పొత్తుల విషయంలో అనేక మైనటువంటి తప్పుడు సమాచారం వస్తుందని అనేక మైనటువంటి తప్పుడు వదంతులు వస్తున్నాయని వార్త పత్రికల్లో కూడా సంబంధంలేని ప్రచురణలు జరుగుతున్నాయని ఇది సబబు కాదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు తెలిపారు. పొత్తుల విషయంలో రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వం అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసిన తరువాతే దానిని వాస్తవికంగా పరిగణించవచ్చు అన్నారు అంతేగాని ఇటీవల ప్రజలు నాయకులు రకరకాల ఊహాగానాలతో మీడియా ముందుకు వస్తున్నారు అన్నారు. వాటిలో ఏ ఒక్కటి కూడావాస్తవం లేదన్నారు అధికార ఎన్నికల కార్యాచరణ మొదలవుతుందనిఅన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ప్రకటననే అధికార ప్రకటన అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు అవాస్తవాలన్నీ వెలుగులోకి తెచ్చి అయోమయానికి గురి చేయవద్దని వార్తాపత్రికలకు సోషల్ మీడియా మిత్రులకు హితవు పలికారు సోషల్ మీడియాలో వస్తున్నటువంటి వార్తలన్నీ వాస్తవం కాదని అవి ప్రజలు నమ్మవద్దని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి తెలిపారు,

## వాలంటీర్లను సత్కరించిన సర్పంచ్ రమణారెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం టేకూరుపేట గ్రామ సచివాలయంలో శుక్రవారం వాలంటీర్లకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. టేకూరుపేట సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా మిత్రాలతో వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భం గా సర్పంచ్ రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థను తెచ్చి ప్రజల సమస్యలు ఇళ్ల వద్దనే పరిష్కారం లభించే విధంగా చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. జరగబోవు 2024 ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన తెలిపారు. టేకూరుపేట పంచా యతీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నందుకు సర్పంచ్ రమణారెడ్డిని సచివాల య సిబ్బంది మరియు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలిరెడ్డి, జయరాములు, దశరథ రామిరెడ్డి, సుబ్బరాయుడు, జయ రాములు, వైస్ సర్పంచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొండ్లవాగు గ్రామంలో పంట నమోదు పత్రాలు రైతులకు పంపిణీ



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోనీ కామసముద్రం ఆర్బికే పరిధిలోని దొండ్లవాగు గ్రామంలో రబీ 2023-24 సీజన్ లో పంట నమోదు చేసుకున్న రైతులకు పంట నమోదు ధ్రువీకరణ రసీదు పత్రాలను స్థానిక సర్పంచ్ భవాని రామ్మోహన్ రెడ్డి తో కలిసి రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు కూడా ధ్రువీకరణ పత్రాలు రశీదు ఆర్బికే సిబ్బంది నుండీ పొందాలని తెలిపారు. రైతులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆర్బికె సిబ్బందికి సూచించారు. లింగాల మండలంలోని ప్రతి ఆర్ బి కే లోను పంట నమోదు చేసుకున్న రైతులందరికీ కూడా పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు ఆర్బికే సిబ్బంది ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రం పొందిన రైతులకు పంటల బీమా,పంట నష్ట పరిహారం,రైతు భరోసా,పియం కిసాన్,సున్నా వడ్డీ పంట రుణాలు,విత్తనాలు, మరియు ఎరువులు మొదలగు వాటిని పొందుటకు ఉపయోగకరంగా ఉంటుంది అని తెలిపారు. ప్రతి ఒక్క రైతు కూడా బాధ్యతగా తాము పంట నమోదు చేసుకున్న వాటి వివరాలు తెలుసుకుని పంట నమోదు రసీదు పత్రం పొందాలని కోరారు.రైతులు తమ పొలము లో ఏయే పంటలు ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో పంట సాగు చేశారు, అలాగే వర్షాధారామా, లేక నీటి ఆధారమా,పంట నాటిన లేదా విత్తిన తేదీ,పంట రకాలు, ఖాతా నెంబరు,సర్వే నెంబరు,విస్తీర్ణం మొదలగు విషయాలన్నీ ఇందులో ధ్రువపరిచి ఉంటాయని తెలిపారు.అలాగే ఆర్బికే సిబ్బంది అందరూ కూడా పంట నమోదు చేసుకున్న ప్రతి రైతుకు బాధ్యతగా పంట నమోదు పత్రాలను రైతులకు అందించాలని సిబ్బందికి ఏవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది మౌనిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బీసీలకు ద్రోహం చేస్తున్న రాజకీయ పార్టీలు

**- బీసీహెచ్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్**




మదనపల్లె,మేజర్ న్యూస్ : బీసీలను ఏ రాజకీయ పార్టీ కూడా గుర్తించలేదని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అన్నారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా కుమార్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో బడుగు,బలహీన వర్గాల నుంచి రాజకీయ ప్రాధాన్యత కోసం స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలబెడుతున్నట్లు ప్రకటించారు.దీనిపై త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి కలిసి వచ్చే వారిని,పార్టీలను కలుపుకుపోతామన్నారు. అదేక్ర మంలో మదనపల్లి నియోజకవర్గం ఎన్నికల సంగ్రామంలో తానే పోటీలో ఉంటానని బోడెం రాజశేఖర్ ప్రకటించారు.ఇందులో భాగంగా ఈ నెల 25 తర్వాత పూర్తి స్థాయిలో ప్రజాక్షేత్రంలోకి అందరినీ కలుపుకొని ముందుకెళ్తామ న్నారు.బీసీల అభ్యున్నతికి కలసి వచ్చే,అవకాశాలు ఇచ్చే రాజకీయ పార్టీలకు మద్దతు ఇస్తామని పేర్కొన్నారు.ప్రజల్లో బిసిల జనాభా ఎంత,రాష్ట్రంలో తమ వాటా ఎంత అని నిలదీశారు.అన్ని రాజకీయ పార్టీలు బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అవకాశాలు లేకుండా నీరుగార్చారని విమర్శించారు. ఇందుకు ఎన్నికల్లో ఆయా పార్టీలు మూల్యం చెల్లించుకోవలిసిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసిహెచ్పిఎస్ నాయకులు రామలింగయ్య,నాగినేని గోవిందు,కొత్తూరు చిన్న రెడ్డప్ప,చెన్నం రామకృష్ణ, సతీష్,మేకల లక్ష్మీనారాయణ,రామకృష్ణ,కొత్తూరు వెంకటరమణ, నరేంద్ర, అశోక్, శ్రీనివాసులు, ఏ.రెడ్డప్ప, బాషా, మోహన్‌బాబు, మంజులలు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషాకు ఘనస్వాగతం

**అభిమాన నాయకుడిపై పూలవర్షం కురిపించిన టిడిపి శ్రేణులు**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషాకు పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు.పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మదనపల్లి ఉమ్మడి పార్టీలలో టిడిపి అభ్యర్థిగా షాజహాన్ బాషా పేరును ప్రకటించిన అనంతరం తిరుపతి నుండి రోడ్డు మార్గంలో మదనపల్లికి చేరుకొన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి మండలం కాశీరావు పేట వద్దకు టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకొని తమఅభిమాన నేతకు అఖండ స్వాగతం పలికారు.అయనతోపాటు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహ నాలు, కార్లతో సిటియం నుండి మదనపల్లి వరకు ప్రదర్శన కొనసా గింది.అడుగడున బాణాసంచా కాల్చి,మహిళలు మంగళ హారతులు పట్టి,పుష్ప గుచ్చాలు అందించి,పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో సన్మానించారు.సిటిఎం నుండి మొదలైన ప్రదర్శన సిటిఎం రైల్వే స్టేషన్,ఎస్టేట్, ఆర్టీసీ బస్టాండు,టౌన్ బ్యాంక్ సర్కిల్,బెంగుళూరు బస్టాండు,ఎన్టీఆర్ సర్కిల్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.అనంతరం దివంగత ఎన్టీఆర్ విగ్రహనికి పాలాభిషేకంచేసి పూలమాల వేసి నివాళులర్పించారు.మదనపల్లె కు టిడిపి అభ్యర్థి రాకతో పార్టీ నూతన ఉత్సాహన్ని నింపింది.దీంతో అభ్యర్థి షాజహాన్ బాషా రెట్టించిన ఉత్సాహంతో అభిమానులకు,పార్టీ శ్రేణులకు,కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.టిడిపి కంచుకోటలో పార్టీ అభ్యర్థి షాజహాన్ బాష గెలిపించుకొని తిరిగి పూర్వ వైభవం తీసుకువస్తామని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా టిడిపి అభ్యర్థి షాజహాన్ బాష మాట్లాడుతూ తనకు నియోజకవర్గంలో ఘనంగా స్వాగతం పలికిన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో ఎన్నికల ప్రచారంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో వుంటూ,ప్రజా సేవకు పునరంకితం అవుతానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగ రాజు,నాయకులు జి.వి.నాయుడు,పఠాన్ ఖాదర్ ఖాన్,నాదెళ్ల విద్యా సాగర్,ఎస్.ఏ.మస్తాన్,నవీన్ చౌదరి,నాగూర్ వలి,షంషీర్,ముసలికుంట నాగయ్య,దుబ్బిగాళ్ల భాస్కర్,డ్యాన్స్ రెడ్డెప్ప,బాలమాలి శేఖర్,సైదు,ఖాజా హుస్సేన్,రాగినేని రఘుపతి నాయుడు,కొడవలి శివప్రసాద్,వైశ్యా బ్యాంకు రమణ,పూల మురళి,గిరీష్ కుమార్,ఇంతియాజ్,హొటల్ శంకర్,మాకినేని చంద్రశేఖర్,రెడ్డి బూ,హసీనా,నాగమణితో పాటు పలువురు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములు పరిశీలించిన జిల్లా ఎస్పీ

### సార్వత్రిక ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా డేగ కన్ను వేయండి..
### పోలీసులను ఆదేశించిన జిల్లా ఎస్పీ కృష్ణారావు

మదనపల్లి, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో ఎలాంటి ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి వీలు లేకుండా పోలీసులు డేగ కన్నుతో నీకు ఆ పెట్టాలని జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశించారు. మదనపల్లి నియోజకవర్గం లో ఎస్పీ స్థానిక డిఎస్పి ప్రసాద్ రెడ్డి తో కలిసి పర్యటించారు. మొదట మదనపల్లి జడ్పీ హైస్కూల్లోనే స్ట్రాంగ్ రూములను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం రామసముద్రంలో పర్యటించి పోలీస్ స్టేషన్ తనిఖీ అనంతరం సరిహద్దు చెక్ పోస్టులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలు లేదన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించి పోలీసులు నిత్యం నిఘాతో ఉండాలన్నారు. బయట రాష్ట్రాల నుంచి కొత్త వ్యక్తులు వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో గొడవలు జరగకుండా పార్టీల నేతలతో నిత్యం మాట్లాడుతూ.. వారి సమస్యలను పరిష్కరిస్తుండాలని సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు గొడవలు అల్లర్లకు పాల్పడితే ప్రలోభాలకు తలగకుండా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు



పంపాలన్నారు. ఎస్పీ పర్యటనలో సీఐలు వల్లి భాష, యువరాజు, కృష్ణమూర్తి, శేఖర్, సద్గురుడు ఎస్సైలు వెంకటసుబ్బయ్య, వెంకటేష్, రవికుమార్, లోకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శాంతి లింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు



పుల్లంపేట, మేజర్‌న్యూస్: పుల్లంపేటలో వెలసిన శ్రీ శాంతి లింగేశ్వర స్వామి హుండీ నీ గురువారం లెక్కించారు.జిల్లా దేవాదాయ శాఖ అధికారి సమక్షంలో లెక్కించగా 86,649 రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ హుండీ లెక్కింపు సి. విశ్వనాథ్ జిల్లా దేవదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో బండారు వెంకట సురేష్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యుడు, జి కొండారెడ్డి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి, పి సుధీర్రెడ్డి, రాజంపేట సమూహ దేవాలయాల జూనియర్ అసిస్టెంట్, వై హరినాథ్,అటెండర్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి, శ్రీ శివ పార్వతి పాఠశాల కరస్పాండెంట్ సోము బాలాజీ బాబు , స్కూల్ టీచర్ హరి మొదలగు వారి సమక్షంలో నిర్వహించారు.

## నవరత్నాలతో ప్రజలు సుభిక్షం

### - ఎంపిటిసి కటిక చంద్ర శేఖర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎంపిటిసి కటిక చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పాతహాలు వీధి, బొడ్డురాచన్న వీధుల్లో మేము మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వద్దకు వెళ్లి ఈ ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ సారధ్యంలో రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల లబ్ధి చేకురిందన్నారు. అలాగే అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన సాగిందన్నారు. తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, సచివాలయ కన్వీనర్లు నసీమ్ బాషా, ఆది నారాయణ, బికారి, గృహసారధులు అంజీ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమాజ్ వాద్ పార్టీ మండల కమిటీలు



ముద్దనూరు మేజర్ న్యూస్: సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర కమిటీ జాతీయ నాయకుడు జగదీష్ రాష్ట్ర సోషలిస్ట్ దింకర్స్ బోట్ల మధు యాదవ్ రాష్ట్ర ప్రెసిడెంట్ పాశం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కడప జిల్లా ప్రెసిడెంట్ బావనాసి వెంకట సుబ్బరాయుడు ఆదేశాల మేరకు కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ సమాజ్వాది పార్టీ ఎమ్మెల్యే ఎద్దుల రమేష్ ఆధ్వర్యంలో ముద్దనూరు లో ఎల్ యమ్ కాంపౌండ్ నందు సమాజ్ వాదీ పార్టీ ముద్దనూరు మండల అధ్యక్షుడు గా బుశ శంకర్ నియమించడం సమాజ్ వాదీ పార్టీ కీ ముద్దనూరు మండల ఇన్చార్జిగా తన బాధ్యతలను నివర్తిస్తానని తన వంతు పార్టీకి గెలుపు కోసం కృషి చేస్తానని తెలియజేశారు ఈ సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎద్దుల రమేష్ మాట్లాడుతూ ముదునూరు మండలంలో శంకర్ ను మండల అధ్యక్షుడిగా నియమించి బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది జమ్మలమడుగు నియోజకవర్గం ప్రజలు సమాజ్ వాదీ పార్టీకి గాలి పంపు గుర్తుగా ఇవ్వడం జరిగింది ప్రజలందరూ గుర్తించి జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎద్దుల రమేష్ నాన్ను గెలిపించలాని కోరారు ఈ సందర్భంగా సమాజ్వాది ప్రవీణ్ రాజు శీవకృష్ణ నాగేంద్ర శేఖర్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : డీఎస్‌ఓ రఘురాం



రాయచోటి, మేజర్ న్యూస్ : వినియోగదారులు చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని డిఎస్ఓ రఘురాం పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని డిఎస్ఓ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎస్ ఓ రఘురాం మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో ఉపయోగించే ప్రతి వస్తువుపైన చట్టపరమైన హక్కును ప్రభుత్వం కల్పించిందని వినియోగదారులు తమ హక్కుల పట్ల ఎప్పటికప్పుడూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. చాలామంది చట్టాలపై అవగాహన వున్నా ఆచరణలో పెట్టకపోవడం వల్ల చాలా వరకు మోసపోతున్నారని, ఇది కేవలం వినియోగదారుడి నిర్లక్ష్యం అన్నారు. అవగాహన లోపం వల్ల ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ చట్టాలపై కొంతవరకైనా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం వ్యాపారం విస్తృతం అవుతున్న నేపథ్యంలో చాలా వరకు మోసం కూడా జరుగుతుందని ఇలాంటి సమయంలో వినియోగదారులుగా మనమే జాగ్రత్త పడాలన్నారు. మొదటగా బాధ్యతలను గుర్తుంచుకొని మీ హక్కును సాధించుకొని, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలను చైతన్య పరచడంలో విద్యార్థులు, మీడియా ప్రముఖ పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎరువులు, పురుగు మందులు తదితరాల కొనుగోళ్ల సమయంలో బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం శ్రీరామమూర్తి, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పౌర సరఫరాల డీలర్లు, కన్సుమర్ వాలంటరీ ఆర్గనైజర్స్, హెూల్ సేల్, రిటైల్ కిరాణా మర్చంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు జరిగేలా ప్రణాళికా బద్దంగా బందోబస్తు ఏర్పాటు చేయాలి : ఎస్పీ



బద్వేలు మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆదేశించారు. శుక్రవారం బద్వేలు పట్టణం లోని మునిసిపల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు లో బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో రెండో దశ వర్క్ షాప్(శిక్షణా కార్యక్రమం) నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్(క్లిష్టతర/సమస్యా త్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ట్రబుల్ మాంగర్లు,రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో మైదుకూరు డి.ఎస్.పి వెంకటేశులు, సి.ఐ.లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా

బద్వేలు మేజర్ న్యూస్: వారం రోజుల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే పద్యంలో ప్రచారంలో వేగంగా దూసుకుపోతున్నారు. శుక్రవారం బద్వేల్ మండలంలోని గొడుగునూరు, పుటాయపల్లి గ్రామాల అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయాలను ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ సుధా ప్రారంభించారు. పుట్టాయి పల్లెలో క్యాన్సర్ పేషెంట్ కు ముఖ్యమంత్రి సహాయనిధి 6,80,000 చెక్కును ఎమ్మెల్సీ బీసీ గోవిందరెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ సుధా పంపిణీచేశారు, అనంతరం పుట్టాయిపల్లి, గొడుగునూరులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు, వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి చెందిందని ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం



ద్వారా లబ్ధి చేకూర్చరణి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దేవసాని ఆదిత్యరెడ్డి. బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు నిమ్మకాయల సుధాకరరెడ్డి.జడ్పీటిసి చిన్న పోల్ రెడ్డి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలిరెడ్డి, బద్వేలునియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ కేశవరెడ్డి, బోడపాడు రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.